# అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఆర్య వైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఉప్పల్ అభ్యర్థి బండారి
- బీఆర్ఎస్ అభ్యర్థికే మా మద్దతు : ఆర్య వైశ్య సంఘం



ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆర్యవైశ్య ప్రతినిధులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నేత ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, అధ్యక్షుడు కాసం వెంకటహరి

చర్లపల్లి, నవంబర్ 6 : అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తాలు పేర్కొన్నారు. సోమవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని వాసవి భవన్‌లో మేడ్చల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కాసం వెంకటహరి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం అభ్యర్థి బండారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంను అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారని, దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేశారని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. గత ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో లేని పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టి అన్ని వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకున్నారన్నారని గుర్తు చేశారు. ప్రత్యేక చొరవతో ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అమలుకాని హామీలను గుప్పిస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగు రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. ఆర్యవైశ్యులు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ది నాగరాజు, పెద్ది శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం


చర్లపల్లి, నవంబర్ 6 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. సోమవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివసాయినగర్‌లో ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, పండాల శివకుమార్‌గౌడ్, తాళ్ల వెంకటేశ్‌గౌడ్, సారా అనిల్, జయకృష్ణ, మహిపాల్‌రెడ్డి, చల్లా వెంకటేశ్, జాండ్ల సత్తిరెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, కడియాల యాదగిరి, లక్ష్మారెడ్డి, కడియాల బాబు, గిరిబాబు, కొమ్ము సురేశ్, కడియాల బాబు, కొమ్ము రమేశ్, సానెం రాజుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్‌రాజుగౌడ్, రెడ్డినాయక్, రాఘవరెడ్డి, సత్యనారాయణ, సుభాష్, మురళి, పాండు, వెంకట్ రెడ్డి, నజీర్, పుష్పలత, అలీ, బాల్‌నర్సింహా, నవనీత, సత్తెమ్మ, లలిత, సోమయ్య, ముత్యాలు, రాధకృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

***మీర్‌పేట్ డివిజన్‌లో ..***

మల్లాపూర్, నవంబర్ 6 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ఎక్స్‌టెన్షన్, ఎన్టీఆర్ నగర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మధు ముదిరాజ్, అంజి, భీష్మాచారి, మంజుల, రాజు, బాలరాజు, కరుణాకర్, నర్సింహ, విష్ణు, సుశీల్, చారి, శేఖర్‌గౌడ్, నరేందర్, నిసార్ అహ్మద్‌గోరి, తదితరులు పాల్గొన్నారు.

***మల్లాపూర్ డివిజన్‌లో..***

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్, జేఎన్ఎన్‌యూఆర్‌ఎం ఫేస్ – 1లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాలనీవాసులకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ శివసాయినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి




మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

## భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు

ఉప్పల్/రామంతాపూర్, నవంబర్ 6: చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరారు. చిలుకానగర్ డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బన్నాల ప్రవీణ్, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీరప్పగడ్డ యూత్ కాంగ్రెస్ నాయకుడు బానుగౌడ్‌తోపాటు వందలాది మంది యువకులు , ఆదర్శనగర్‌కు చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎదుల్ల కొండల్‌రెడ్డి, జగన్, పండ్ల కిషన్, బింగి శ్రీనివాస్, రాజ్‌కుమార్, రామానుజన్, రమేశ్ గౌడ్, మెట్టు ప్రభాకర్‌రెడ్డి, కుంభం నర్సింహారెడ్డి, రాజారెడ్డి, పి.రాంరెడ్డి,, మహేందర్‌రెడ్డి,పి. శ్రీనాథ్‌రెడ్డి, జంగారెడ్డి, నరేందర్‌రెడ్డి, సందీప్, శ్రీధర్, గడ్డంపల్లి, రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**నాచారంలో నాయీబ్రాహ్మణులు, కాంగ్రెస్ నేతల చేరిక..**

నాచారం డివిజన్‌లో నాయీబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. అలాగే.. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో 500ల మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరా రు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, రవీందర్, ఆంజనేయులు, రమేశ్, కిరణ్, శ్రీకాంత్, నరేశ్, యాకన్న, ఉపేందర్, శ్రీనివాస్, స్వామి, నాగరాజు, రమేశ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకానగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



నాచారంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయీబ్రాహ్మణులు



సాయిబాబానగర్‌లో వృద్ధురాలిని ఓటేయాలని కోరుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

## ఆప్యాయంగా పలకరిస్తూ..ప్రచారం


కాప్రా, నవంబర్ 6 :తనను ఆశీర్వదించాలని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రా డివిజన్ ఇందిరానగర్, సాయిబాబానగర్ కాలనీల్లో లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప, గడపకూ తిరుగుతూ ప్రచారం చేశారు. పలు షాపుల వద్ద ఆగి వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ కరపత్రాలు ఇచ్చి, దుస్తులు ఐరన్ చేస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజు, బద్రుద్దీన్, నవీన్‌గౌడ్, పాండు, కొండల్‌గౌడ్, సోమ్‌నాథ్, ఎండీ అలీ, చందు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి




చర్లపల్లి డివిజన్, శ్రీమారుతి ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు , తదితరులు

చర్లపల్లి, నవంబర్ 6 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీమారుతి ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, పద్మారెడ్డి, గంప కృష్ణ, సారా అనిల్, అశోక్, నర్సింహారెడ్డి, బాలాజీ నాయక్, దామోదర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, దుర్గారెడ్డి, చలమారెడ్డి, లక్ష్మీనారాయణ, నర్సింహాగౌడ్, శ్రీనివాస్, ఆదిమహా విష్ణు, యాదగిరితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారిని గెలిపించాలని కోరుతూ మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు

## బండారికి కులసంఘాల మద్దతు ..



ఉప్పల్ సాయిబాబా కాలనీ, విజయపురి కాలనీలో సోమవారం నూర్‌బాషా దూదేకుల ముస్లిం మైనార్టీల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. తామంతా బండారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరటికాయ భాస్క ర్, మేకల హనుమంతారెడ్డి, మహిళలు పాల్గొన్నారు. *– రామంతాపూర్, నవంబర్ 6*